సంక్షిప్తం..

నూతన పీఈటీలకు అభినందన



నిజామాబాద్ నాగారం: నగరంలోని డీఈవో కార్యాలయంలో శుక్రవారం డీఎస్సీ ద్వారా పీఈటీలుగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి అభినందించారు. అలాగు వారికి సూచనలు, సలహాలను అందించారు. వృత్తిని సక్రమంగా నిర్వహించాలని విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

ప్రేమ్‌లాల్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్‌కు సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. ఈనెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో ప్రదానం చేయనున్నట్లు అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు విజయ్‌కుమార్ నుంచి సమాచారం వచ్చినట్లు ప్రేమ్‌లాల్ శుక్రవారం తెలిపారు.

జయ జయహే మహిషాసురమర్ధిని



న్యావనందిలో 340 రకాల నైవేద్యాలు



నగరంలో మహిషాసురమర్దిని అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవార్లు



గాజులపేటలో యజ్ఞం చేస్తున్న స్వాములు



రావుట్లలో వాహనాలకు పూజలు



నగరంలోని లలితాదేవి ఆశ్రమంలో చండీయాగం



గౌతంనగర్‌లో..



పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



నిజామాబాద్‌లో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నగరంలోని పలు డివిజన్లలోగల అమ్మవారి మండపాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవాని మాల ధరించే భక్తుల సంఖ్య ప్రతియేటా పెరుగుతుండటం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అభిలాషించారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది రోజుల నవరాత్రి పూజల్లో పాల్గొంటూ ఉపవాస దీక్ష చేపడుతున్నారన్నారు. వారి నాయకత్వంలో భారత్ అన్నిరంగాల్లో ముందుకు సాగుతుందన్న విశ్వాసం వ్యక్తంచేశారు.

ఘనంగా మహర్నవమి వేడుకలు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం మహర్నవమి (మానాయి) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇళ్ల వద్ద వాహన పూజలు నిర్వహించారు. రైతులు పంటలు చల్లంగా ఉండాలని కోరుతూ పంటపొలాల వద్ద మైసమ్మ పండుగలు చేశారు. గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లకు వాహన పూజ నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద బలిపూజ నిర్వహించారు.

నేడు విజయదశమి..

నిజామాబాద్ అర్బన్ రూరల్ నియోజకవర్గాల్లో శనివారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ప్రజలు శమి, ఆయుధపూజ, వాహన పూజలు నిర్వహిస్తారు. జమ్మి వృక్షానికి పూజలు చేసి పాలపిట్టను దర్శనం చేసుకుంటే శుభాలు కలుగుతాయని ప్రజల నమ్మకం. నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో రావణ దహనానికి ఏర్పాట్లు చేశారు. అలాగే మండలాల్లో ఆలయాలను దసరా సందర్భంగా విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. నగరంలోని మార్కెట్‌లో నగరవాసులు పండుగ సామగ్రి కొనుగోళ్లు చేయడంతో సందడిగా మారింది.



నగరంలోని గంజ్‌లో గుమ్మడికాయలను కొనుగోలు చేస్తున్న ప్రజలు



గాంధీచౌక్‌లో ఆయుధపూజ సామగ్రిని కొనుగోలు చేస్తున్న నగరవాసులు

వీహెచ్‌పీ కార్యాలయంలో ఆయుధ పూజ



నిజామాబాద్ రూరల్: నగరంలోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహార్నవమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈసందర్భంగా పరిషత్ సభ్యులు మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు రెబ్బ ఆనంద్, జిల్లా సహాయ కార్యదర్శి ధాత్రిక రమేష్, జిల్లా కోశాధికారి నాంపల్లి శేఖర్, నగర కార్యదర్శి రాంప్రసాద్ చటర్జీ, భజరంగ్‌దళ్ జిల్లా సహ సంయోజక్ పాతూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రావణ దహనం

నాగారంలోని 10వ డివిజన్ 50క్వార్టర్స్‌లో శుక్రవారం రాజీవ్ గృహకల్ప శ్రీ వీరయూత్ దేవి నవ రాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణ దహనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై, రావణాసురుడి కటౌట్‌ను రామబాణంతో కాల్చారు. కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, పట్ట రాము, సాయి గౌడ్, సాయిరెడ్డి, యోగి, కృష్ణ, దత్తు, నాయకులు పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



నగరంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. రావణాసుర ఫ్లెక్సీ దహనం

ప్రజలకు దసరా శుభాకాంక్షలు



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దసరా పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని అన్నారు. జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగుకు చెందిన సాయి ఈశ్వరి ఇటీవల నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి, ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈసందర్భంగా ఆమెను శుక్రవారం ఆర్మూర్‌కు చెందిన ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచ్ నక్క రాజేశ్వర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా..

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



ధర్పల్లి: మండల కేంద్రంలో హైమాస్ట్ లైట్లను శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి రూ.4.50 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలను తెలిపారు. నాయకులు చెలిమెల నరసయ్య, సుభాష్ గౌడ్, చిన్నారెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

సదస్సును విజయవంతం చేయండి



నిజామాబాద్ సిటీ: నగరంలో ఈనెల 18న ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, వాటి అభివృద్ధి అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి పడిందన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు రావడం లేదన్నారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

పదోన్నతులు కల్పించాలి



నిజామాబాద్ అర్బన్: జిల్లాలోని సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఖాళీగా ఉన్న మండల ఉప విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలి టీపీటీఎఫ్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన అసిస్టెంట్ పరీక్షల విభాగం అధికారి విజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లకు ఇన్‌చార్జి మండల విద్యాశాఖ అధికారుల కేటాయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన గ్రంథాలయ చైర్మన్



నిజామాబాద్ అర్బన్/మోపాల్: రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను ఆయన సన్మానించారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంతిరెడ్డి రాజారెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	93,800
22 క్యారెట్స్	71,872		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	70	100	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	70
కొత్తిమీర	40	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడు	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్-4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

జయ జయహే మహిషాసురమర్దిని

సంక్షిప్తం..

నూతన పీఈటీలకు అభినందన



నిజామాబాద్ నాగారం: నగరంలోని డీఈవో కార్యాలయంలో శుక్రవారం డీఎస్సీ ద్వారా పీఈటీలుగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి అభినందించారు. అలాగు వారికి సూచనలు, సలహాలను అందించారు. వృత్తిని సక్రమంగా నిర్వహించాలని విద్యార్థులకు క్రీడా నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

ప్రేమ్‌లాల్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్‌కు సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం లభించింది. ఈనెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో ప్రదానం చేయనున్నట్లు అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు విజయ్‌కుమార్ నుంచి సమాచారం వచ్చినట్లు ప్రేమ్‌లాల్ శుక్రవారం తెలిపారు.



న్యావనందిలో 340 రకాల నైవేద్యాలు



నగరంలోని లలితాదేవి ఆశ్రమంలో చండీయాగం



నగరంలో మహిషాసురమర్దిని అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవార్లు



రాజులపేటలో యజ్ఞం చేస్తున్న స్వాములు



రావుట్లలో వాహనాలకు పూజలు



గౌతంనగర్‌లో..



పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



నిజామాబాద్‌లో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అలాగే పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. నగరంలోని పలు డివిజన్లలోగల అమ్మవారి మండపాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవాని మాల ధరించే భక్తుల సంఖ్య ప్రతియేటా పెరుగుతుండటం సంతోషకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అభిలాషించారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది రోజుల నవరాత్రి పూజల్లో పాల్గొంటూ ఉపవాస దీక్ష చేపడుతున్నారన్నారు. వారి నాయకత్వంలో భారత్ అన్నిరంగాల్లో ముందుకు సాగుతుందన్న విశ్వాసం వ్యక్తంచేశారు.

ఘనంగా మహర్నవమి వేడుకలు

నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం మహర్నవమి (మానాయి) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇళ్ల వద్ద వాహన పూజలు నిర్వహించారు. రైతులు పంటలు చల్లంగా ఉండాలని కోరుతూ పంటపొలాల వద్ద మైసమ్మ పండుగలు చేశారు. గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లకు వాహన పూజ నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద బలిపూజ నిర్వహించారు.

నేడు విజయదశమి..

నిజామాబాద్ అర్బన్ రూరల్ నియోజకవర్గాల్లో శనివారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈసందర్భంగా ప్రజలు శమి, ఆయుధపూజ, వాహన పూజలు నిర్వహిస్తారు. జమ్మి వృక్షానికి పూజలు చేసి పాలపిట్టను దర్శనం చేసుకుంటే శుభాలు కలుగుతాయని ప్రజల నమ్మకం. నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో రావణ దహనానికి ఏర్పాట్లు చేశారు. అలాగే మండలాల్లో ఆలయాలను దసరా సందర్భంగా విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. నగరంలోని మార్కెట్‌లో నగరవాసులు పండుగ సామగ్రి కొనుగోళ్లు చేయడంతో సందడిగా మారింది.



నగరంలోని గంజ్‌లో గుమ్మడికాయలను కొనుగోలు చేస్తున్న ప్రజలు



గాంధీచౌక్‌లో ఆయుధపూజ సామగ్రిని కొనుగోలు చేస్తున్న నగరవాసులు

వీహెచ్‌పీ కార్యాలయంలో ఆయుధ పూజ



నిజామాబాద్ రూరల్: నగరంలోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహర్నవమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈసందర్భంగా పరిషత్ సభ్యులు మాట్లాడుతూ.. దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు రెబ్బ ఆనంద్, జిల్లా సహాయ కార్యదర్శి ధాత్రిక రమేష్, జిల్లా కోశాధికారి నాంపల్లి శేఖర్, నగర కార్యదర్శి రాంప్రసాద్ చటర్జీ, భజరంగ్‌దళ్ జిల్లా సహ సంయోజక్ పాతూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రావణ దహనం

నాగారంలోని 10వ డివిజన్ 50క్వార్టర్స్‌లో శుక్రవారం రాజీవ్ గృహకల్ప శ్రీ వీరయాత్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణ దహనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై, రావణాసురుడి కటౌట్‌ను రామబాణంతో కాల్చారు. కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, పట్ట రాము, సాయి గౌడ్, సాయిరెడ్డి, యోగి, కృష్ణ, దత్తు, నాయకులు పుట్ట వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



నగరంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ.. రావణాసుర ఫ్లెక్సీ దహనం

ప్రజలకు దసరా శుభాకాంక్షలు



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దసరా పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని అన్నారు. జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగుకు చెందిన సాయి ఈశ్వరి ఇటీవల నీట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి, ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈసందర్భంగా ఆమెను శుక్రవారం ఆర్మూర్‌కు చెందిన ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి, మాజీ సర్పంచ్ నక్క రాజేశ్వర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా..

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



ధర్పల్లి: మండల కేంద్రంలో హైమాస్ట్ లైట్లను శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి రూ.4.50 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలను తెలిపారు. నాయకులు చెలిమెల నరసయ్య, సుభాష్ గౌడ్, చిన్నారెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

సదస్సును విజయవంతం చేయండి



నిజామాబాద్ సిటీ: నగరంలో ఈనెల 18న ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు సదస్సును జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య కోరారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, వాటి అభివృద్ధి అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి పడిందన్నారు. రైతులకు కనీస మద్దతు ధరలు రావడం లేదన్నారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

పదోన్నతులు కల్పించాలి



నిజామాబాద్ అర్బన్: జిల్లాలోని సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఖాళీగా ఉన్న మండల ఉప విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలి టీపీటీఎఫ్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన అసిస్టెంట్ పరీక్షల విభాగం అధికారి విజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లకు ఇన్‌చార్జి మండల విద్యాశాఖ అధికారుల కేటాయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన గ్రంథాలయ చైర్మన్



నిజామాబాద్ అర్బన్/మోపాల్: రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను ఆయన సన్మానించారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంతిరెడ్డి రాజారెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	93,800
22 క్యారెట్స్	71,872		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	70	100	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	70
కొత్తిమీర	40	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడు	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్ -4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)